కథ

**ఏప్రిల్ నెలాఖరు రోజులు. ఉదయం పదిగంటలకే ఎండ చుర్రుమంటోంది. పచ్చటి మాధురి మోము ఎండ వేడికి ఎర్రగా మారింది.**

**దూరపుబంధువూ, అత్త వరసా అయిన మాణిక్యాంతో కల్సి వాళ్ళ డాబా మీద వడియాలు పెడ్తోన్న మాధురి, ఆవిడ చట్టిముక్కున మెరుస్తోన్న రవ్వల ముక్కుపుడకనే చూస్తోంది.**

# రవ్వల ముక్కుపుడక

వడియాల పిండిలో కెలుకుతూన్నా, సూర్యకిరణాలు పడి తళుక్కున మెరుస్తోన్న ఆవిడ ముక్కుపుడకని కొట్లోని మిఠాయిని చేతిలో డబ్బుల్లేని అమాయక బాలుడిలా ఆశగా చూస్తోంది.

'నల్ల తుమ్మ మొద్దులాంటి ఆవిడ చట్టిముక్కున కాకి ముక్కుకి దొండ పండులా ఈ రవ్వల ముక్కుపుడక! పసిమిఛాయ వెన్నెలమున సంపంగి మొగ్గలాంటి నా నాసికనైతే, ఈ ముక్కుపుడక ఇంకెంత తళుకు లీనునో! అర్హత వున్న చోట అవకాశమూ, అవకాశమున్నచోట అర్హత లేకపోవడం ఈ లోకంలోని రివాజు' అనుకుంటూ గట్టిగా మాధురి నిట్టూర్చడం విని, మాధురి దృష్టి తన ముక్కుపుడక మీదుండటం [illegible]ాసి, అప్పటివరకూ రేపు వేసవి శలవులకి వస్తోన్న తన కూతురూ, కొడుకులూ, కోడళ్ళు, మనవలూ మనవరాళ్ళ గురించీ మాట్లాడుతున్న మాణిక్యాంబ ''నా ముక్కు పుడకని తర్వాత చూద్దువుగానిలే కానియ్ త్వరగా, మళ్ళీ మధ్యాహ్నం చేగోడీలు చేయాలి. అయినా మధురం నీకెందుకే ఈ ముక్కుపుడకంటే అంతాశ? ఏనాటికైనా మీ ఆయన నీకు దీని మీదున్న మోజు చూసి చేయించకబోడులే'' అన్నది.

★ ★ ★

మాణిక్యాంబకి తమ్ముడి వరసైన వెంకట్రామయ్య నల్గురు కూతుళ్ళలో నాల్గో కూతురైన మాధురికి తమ బట్టలషాపులో గుమాస్తాగా పని చేసే, ముకుందరావుతో పెళ్ళి జరిపించింది. తాముండే వీధికి మూడో వీధి చివరున్న తమ ఖాళీ స్థలంలో వున్న రెండు గదుల రేకుల షెడ్డుని వుండటానికిప్పించింది భర్త అయిన సుబ్రహ్మణ్యం గారితో. ఈ ఉదారత వెనుక ఆ దంపతుల స్వార్థమూ లేకపోలేదు. ఆ ఖాళీ స్థలంలో వున్న కొబ్బరి, మామిడి చెట్ల సంరక్షణే కాక పెరట్లో కూరగాయలు పెంచే పని వీళ్ళకప్పగించి, ఫలసాయం వాళ్ళనుభవిస్తూంటారు. తమ ఇంట్లోని కార్యక్రమాలన్నింటికీ ఇంటిపన్లకీ మాధురినీ, బయటి పన్లకి ముకుందరావునీ వాడుకుంటూంటారు. వాళ్ళ బట్టల కొట్లో వచ్చే మూడు వేల జీతంతో ఆ సిటీలో ముగ్గురు పిల్లలతో నెగ్గుకురావడం ఎంత కష్టమో అనుభవపూర్వకంగా తెల్సిన వాళ్ళవడాన, మాధురీ ముకుందరావులు వారికి అణిగిమణిగి వుండి, వారి ఆదరణ, అండదండలతో కాలం గడుపుకొస్తున్నారు. మాణిక్యాంబ ఇంట్లో ఏ ఫంక్షనొచ్చినా, వంటమనిషి స్థానంలో మాధురినడ్డంపెట్టుకుని పబ్బం గడుపుకుని, తృణమో ఫణమో ఆమె చేతిలో పెట్టి పంపేది.

''మధురం! ఆ వంట వాళ్ళకి పడేసే బదులు ఆ పది రూపాయలూ నీ చేతిలోనే పెడితే పిల్లలుగల దానివి ఎందుకైనా అక్కరకొస్తాయి కదా!'' అనేది ఏదో వూరికే ఆమెకి సహాయం చేస్తున్నట్టు. ''మా నాన్నగారికి కట్నమియ్యలేకపోయినా మీతో నా పెళ్ళి జరిపించి, నన్నో ఇంటి దాన్ని చేశారన్న విశ్వాసంతో కాకితో కబురంపితే చాలు వాళ్ళింట్లో ఏ అవసరమొచ్చినా వెళ్ళి వాలి, వూడిగం చేస్తున్నానని, బొత్తిగా వంట మనిషిలా, పనిమనిషిలా మా అత్తయ్య నన్ను వాడుకోవడమేం న్యాయం చెప్పండి? మరీ పీనాసితనం గాకపోతే వంటవాళ్ళని పెట్టుకోలేదూ?'' అనేది మాధురి ఒక్కోసారి ముకుందరావుతో.

''మధురం! మీ అత్తయ్య, మావయ్య పీనాసి వాళ్ళేగాక, బతకనేర్చిన వాళ్ళు కూడా. అటువంటి వాళ్ళ నైజమే అంత. ఎవరికీ వూరికే ఏ సహాయమూ చేయరు. అథవా చేసినా, దానికి మూల్యమూ తెలివిగానే రాబట్టుకుంటారు. ఈ సిటీలో మనం వుండడానికో నీడ చూపించారు. వాళ్ళ బట్టలషాపులో నాకు ఉపాధి కల్పించారు. అదెంతగాదూ!'' అనేవాడు. అంతేగాక ఆర్డినరీ కామర్సు డిగ్రీ మాత్రమే కల్గివుండి, వుద్యోగం కోసం కాళ్ళరిగేలా తిరుగుతున్న అతగాడికి వాళ్ళ షాపులో ఉద్యోగమిచ్చిందేగాక, మాధురిలాంటి అందమైన భార్యనిచ్చారన్న కృతజ్ఞతా అతడిలో అంతర్లీనంగా వుండటం చేత, వాళ్ళకణిగిమణిగి వుండేవాడు. కానీ మాధురి మాత్రం- ఏం? తమ మూడోకొడుకు శేఖరం నాకీడైన వాడేగా? నన్ను అతగాడికి చేసుకోవచ్చుగా. నాకున్న అందం తమ ముగ్గురు కోడళ్ళలో ఎవరికుందీ? శేఖరం ప్రక్కన నేనుంటే, మా జంట ఎంత బాగుండేది? అనుకోకుండా వుండలేకపోయేది. మళ్ళీ తనే, 'ఎలా వుంటాను? మా నాన్నో దరిద్రనారాయణుడు గదా! ముగ్గురాడపిల్లల పెళ్ళిళ్ళు చేసి, నడుంవొంగిపోయి, పక్షవాతంతో పడిపోగా, ఈ మాణిక్యమత్తయ్యే పుణ్యం గట్టుకుని, ముకుందరావుతో పెళ్ళి జరిపించింది. పోన్లే నన్నో ఇంటిదాన్ని చేసిందంతే చాలు! అని సరిపెట్టుకునేది. కానీ మాణిక్యాంబ గారి రవ్వల ముక్కుపుడకని చూసినప్పుడల్లా దాని మీద మాధురి కోరిక మాత్రం మానని గాయంలా ఆమెని సలుపుతూనే వుండేది. 'నేను మెచ్చిన శేఖరానికి పెళ్ళాన్ని గావాలనే కోరికే తీరలేదు. పుట్టి బుద్దెరిగాక, మాణిక్యమత్తయ్య కూతురు సీత కట్టుకున్నలాంటి ఒక్క పట్టులంగా కట్టుకోవాలన్న కోరికా తీరలేదు. ఆ మాటకొస్తే, ఇంకా చాలా కోరికల్ని తమ లేమివల్ల తాను చంపేసుకుంది. కానీ అందరూ పొగిడే అందమైన ముఖంగల నా నాసికన మాణిక్యమత్తయ్య రవ్వల ముక్కుపుడకలాంటిది పెట్టుకోవాలనే కోరికని మాత్రం చంపుకోలేను. జీవితంలో ఎప్పటికైనా ఆ కోరిక తీరకబోతుందా?' అనుకునేది మాధురి. నేనేం వంకీ వడ్డాణం అడగడం లేదుగా. ముక్కుపుడక లాంటి చిన్న నగే కదా! పెద్ద ఖరీదు చెయ్యదులే అనుకుని, ఎన్నోసార్లు ముకుందరావుని అడిగి, లేదనిపించుకుని బాధపడేది. అయినప్పటికీ దానిమీద ఆశ మాత్రం ఆమె మనసులోంచి చెరిగిపోవడం లేదు. దానికోసం రూపాయి, రూపాయిగా కూడబెట్టుకుంటూనే వుంది మాధురి. ముకుందరావుకి ఆమె మీద ప్రేమలేకపోలేదు. పేదవాడికి పెళ్ళాం మీది ప్రేమ గుడ్డివాడి చేతిలోని దీపం లాంటిదని అతడనుకుంటాడు. ఖరీదైన, అందమైన చీరల్లోను నగల్లోను, అందమైన మాధురిని చూడాలని అతడూ అనుకుంటాడు. చేతగానితనంతో మిన్నకుండిపోతాడు. మూడురోజులుగా అప్పడాలనీ, పిండివంటలనీ, కందిపొడుం చేయటమనీ ఈ

పనులతో ఒళ్ళు నొప్పులు చేసి ది మాధు రికి. ఆవిడ కొడుకులూ, క వళ్ళిద్దరూ వచ్చారు. వాళ్ళుండగా వెళ్ళడ మాధురి కిష్టం వుండదు. ఏదో న్యూ తాభావం, తక్కువదనం వాళ్ల ముందు ి వని నిలువ నియ్యదు. మాణిక్యాంబ కూ తా మాధు రిని పిలవదు. ఏదో ఓ రోజెి , పలకరిం చొస్తుంది మాధురి. వాళ్ళు ఎప్పుడైనా పిల్లలకి బట్టలు, బొమ్మల్లా టివి తెస్తే ఇస్తుంటారు. వాళ్ళందరూ ి సిసి ఊటీ కొడై వెళ్ళారు. పెరట్లో అ ట్లగిన్నెలు తోముకుంటోంది మాధురి. పిల్లల పరీ క్షలయిపోయినై. ముగ్గురు వీధిలో ఆడుకుంటున్నారు. ఆరోజు ఆదివారం. ముకుందరావు పెరటి గు ్మం మీద కూర్చుని మాధురినే చూస్తూ అన్నాడు-''మధురం! ఎం ఖరీదైన చీరలు కట్టినా, ఎన్ని నగలు ట్టినా మీ అత్తయ్య కోడళ్ళిద్దరూ నీ వ ందు దిగ దుడుపే. కోడళ్ళు తెచ్చిన లక కట్నాలు చూసుకున్నారు కానీ కొడుక ుకు తగిన వాళ్ళా కాదా అని చూసు లేదు మీ అత్తయ్యా వాళ్ళు.''

'వాళ్ళకంత విశాల హృదయ ే వుంటే, నా గతి ఇలా ఏడ్చేదే కాదు' అనుకుంది మనసులో మాధురి.

''మధురం! ఈ సంధ్యకిర ాలు పడి నీ మోమెలా మెరుస్తోంద తెల్సా? ఎంతందంగా వున్నావో?'' ి న్నాడామెనే చూస్తున్న ముకుందరావు.

''ఊ..ఊ..పొగడ్తలకేం తక ్కువ లేదు. ఈ ముక్కుకో రవ్వల మ క్కుపుడక చేయించమని, పెళ్ళైన నాట ుండీ అడు గుతుంటే పదేళ్ళైనా చేయిం టం చాత కాలేదు. నేనేం వంకీలు, వడ్డాణ ాలూ, నెక్ల ేసులూ అడిగానా? ముష్టి మ ూడు వేలు పెడ్తే వస్తుంది ముక్కుపుడక ఈసడిం పుగా అంది మాధురి.

''మీ మామయ్య పీనాసిత ం నీకు తెలియన్దా మధురం? ఒక్క నెల వంద ా పాయలెడ్వాన్నుగా కూడా ఇవ్వడు. నాకొచ్చే జీ మే మూడు వేలైతే, మూడు వేలతో రవ్వల మ క్కుపుడకిప్పుడెలా చేయించగల్ను మధురం? క్కడికీ పిల్లల్ని నీ కోరిక మీద కాన్వెంటు స్కూళ్ళల్లో చేర్పించానా లేదా? ఇంకొన్నాళ్ళోపిక పట . ఎలాగైనా డబ్బు కూడబెట్టి చేయిస్తాను. నాకు మాత్రం వుండదా? నీ కోరిక తీర్చాలనీ! కాకపోతే మయం సందర్భం, స్తోమతు కల్సిరావాలని ాస్తున్నానంతే!'' అన్నాడు చిన్నబుచ్చుకుని ము ుందరావు.

''నేను బతికుండగా అవే కల్సిరావు, నాకే క కా తీరదు'' అన్నది మాధురి గిన్నెలు గట్టిగా ు కొడ్తూ. ఆమె కోపానికీ, అసహనానికీ, వ్యక్తప రు ్తున్న నిరసనకీ ముకుందరావు ఖిన్నవదనంతో ఆ ఎదురుగా వుండలేక వంకీనున్న చొక్కా తగి లిం ుకుని విసురుగా బయటికెళ్ళిపోయాడు. ఆ వె టమే అర్ధరాత్రికో ఇల్లు జేర్తాడని ఆమెకీ తె ు. ఇక ఆ రాత్రికతడి కభోజనమే. ఇది ఆ కా ురంలో నిత్య భాగోతమే. మరెన్నో దిగువ మ ్యతరగతి కాపురాల్లోని సాధారణ సందర్భమది. మ నాటికి మళ్ళీ మామూలే. చాలీచాలని ఆదా యా లు. అవి తీర్చలేని కోరికలు. కోరికలు తీరని

ఎస్. విజయలక్ష్మిప్రసాద్

పరితాపాలు. పిల్లకోసం సర్దుబాట్లు. ఆ జీవనస్ర వంతిలోని సాధారణ విషయాలు. లెక్కలేకుండా లక్షల్లో ఆదాయం. వేలల్లో జీతాలూ వచ్చి పడే ధన వంతుడికది తేలికే కావచ్చుగానీ, ముకుందరావు లాంటి నిత్యావసరాలకే కటకటగా వున్న ముగ్గురు పిల్లల తండ్రికి మాత్రం భార్య ముచ్చటపడిన రవ్వల ముక్కుపుడక అందని జాబిలే.

రాత్రి పదింటికి ఇంటికి చేరాడు కాళ్ళీడ్చు కుంటూ ముకుందరావు. పిల్లలు ముగ్గురూ, ఒకరి మీదొకరు కాళ్ళూ చేతులూ వేసుకుని నిద్రలో వున్నారు. వంటింటి గుమ్మంలో కూర్చుని, సాయంత్రం పెరట్లో పూసిన బొండు మల్లెలు మాలకడ్తోంది మాధురి. పున్నమి వెన్నెల



ఆ మోముపై పర్చుకుని ొంతులీనుతోంది
మాధురి మోము. ఆ మల్లెల పరిమళ మెల్లెడలా
వ్యాపించింది. మాలగా కట్టి పూలు అక్కడే
పెట్టి, ఇద్దరికీ కంచాలు పెట్టి భోజనం వడ్డించి
అతడ్ని పిల్చింది. ''రవ్వల మ క్కుపుడక తర్వాత
చేయిద్దురుగానిలే, ముందు భ జానానికి రండి''

''నువ్వు తిని పడుకో. నాకా ి లేదు'' చెప్పాడు
రేకు కుర్చీ పెరట్లో వేసుక్కూ ్చని.

## దియాకి కోప మొచ్చింది

**సినిమా ఇండస్ట్రీ ీ రూమర్లకి కొదవేముంది? ( యాకి, ఆమె బాయ్‌ఫ్రెండ్‌కి ఈ ధ్య కొన్ని అభిప్రాయభేదాలొచ్చినట్టు పరిశ్రమ వర్గాలు చెవులు కొరుక్కుంటున యి. దియాతో చెట్టాపట్టాలేసుకుని తిరిగి సచ్‌దేవ ఇప్పుడు నేహా వెంట పడినట్టు ీజనం ఉవాచ. అయితే నేహాకీ, తనకీ మధ్య ఎలాంటి ఫ్రెండ్షిప్ లేదని చెబుతున్న సచ్‌దేవ సినిమా ఛాన్సుల కోసం హీరోయి ్స్ నా దగ్గరికి వస్తుంటారు. అంతమాత్ర వ నాకు వారికీ మధ్య ఏదో ఉందని రూ ర్లు సృష్టించడం ఎంతవరకూ సబబు?" అ ) ప్రశ్నిస్తున్నాడు. దీంతో నేహా, దియ ులు ఇప్పుడు వార్తల్లోకొచ్చారు. ఇదిలా ంటే దియా సచ్‌దేవతో స గా మాట్లాడడం లేదట.**

''ఏమీ తినందే, ఆకలెల
తీరింది?'' ఆమె లేచి వం
గదిలో క్రింద పరుపు వా
పక్క వేస్తూ అన్నది.

''సాయంత్రం నువ్వ
మాటల్లో నిండిపోయింది
అన్నాడు సిగరెట్ కాలుస్తూ.

మనసు బాగా లేనప్పు
మాత్రమే అతడు సిగరెట్ కా
స్తాడని ఆమెకి తెల్సు.

''పదేళ్ళ క్రితం కన్నవాళ్ళ బంధం
తెంచుకుని, మీ చిటికెన వేల పట్టుకుని మీ
జీవితంలోకొచ్చా. పెళ్ళికాక ందు నాకేం
కావాలన్నా అమ్మనీ, నాన్ననీ డిగా. మరి
ప్పుడు నా కోరికలూ, నా క ూ మీరేగా
తీర్చాల్సింది. పదేళ్ళప్పుడు ట్టుపరికిణీ
కోసం హఠం చేసి, నాన్నతో బ్బలుతిన్నా.
ఇప్పుడు రవ్వల ముక్కుపుడక కోసం మీతో

ానులే. నా మాటలు మిమ్మల్నంతగా బాధిస్తే
తిట్టండి, కొట్టండి. కానీ ఇలా అలిగి కడుపు
ప్పుకోవద్దు'' కళ్ళనిండా నీళ్ళతో ఆమె అన్న
ంలకతడి మనసు కరిగి నీరైంది. చేతిలో సిగ
పారేసి వచ్చి, ''మధురం'' అంటూ ఆర్తిగా
ి చేతుల్లో చుట్టేశాడు. మౌనంగా భోజనం
ు. అంతకు ముందేమీ జరగనట్లే, ఆమె
ంచిన మల్లెలు ఆమె బారెడు జడలో తురి
ు. పెరటి తలుపులు మూసినా, కిటికీలోంచి
్న వెన్నెల్లో తడుస్తూ, వెతలన్నీ మర్చి ఆ
తొలిరేయన్నట్లు సుఖాల తీరాల్లో విహరిం
. దాంపత్యంలోని మహత్తు అదే. ఎలాంటి
ాపాలైనా, అపార్థాలైనా ఒక్క అనుభవంతో
్తకుపోతాయి. ఏవీ ప్రొలాంగవవు, అన్నీ
తాత్కాలికమే. లేకుంటే
వ ం న ంగ డ
వ ుంద ుకు
సాగదు.



★ ★ ★

నానాటికీ మాధురికి రవ్వల ముక్కుపుడకపై కోరిక పెరుగుతోందేగానీ వీసమంతైనా తగ్గటం లేదు. అక్కడికీ కూరగాయలు చాటుమాటుగా అమ్మిన డబ్బులు, పక్క వీధిలోని టైలరు ప్రభావతికి కాజాలు, చేతికుట్లు కుట్టివ్వగా వచ్చిన డబ్బులు అన్నీ కల్సి ఐదొందలు ముకుందరావుకి కూడా తెలీకుండా తన రవ్వల ముక్కుపుడక కోసం దాచుకుంది మాధురి. పేదవాడికి పొదుపు అచ్చిరాదన్నట్టు, చిన్న కొడుక్కి మలేరియా జ్వరం వచ్చింది. సమయానికి ముకుందరావు దగ్గర డబ్బుల్లేకపోవటాన, రూపాయి రూపాయిగా కూడబెట్టుకున్న ఆ ఐదొందలూ కొడుకు వైద్యానికి ఖర్చుపెట్టక తప్పలేదు. ''అమ్మ పెట్టదూ, అడుక్క తిననీదనీ మీరెలాగూ నాకు ముక్కుపుడక చేయించలేరు. నేను కష్టపడి కొనుక్కుందామనుకున్నా, పడనీయరు!'' అన్న మాధురి నిష్ఠూరపు మాటలు విని, 'నాలాంటి అసమర్థుడికి మాధురిలాంటి అందమైన భార్య దొరకనే కూడదు' బాధగా అనుకున్నాడు ముకుందరావు.

ఆమె అందమైన నాసికను చూసినపుడల్లా తన అసమర్థత గుర్తొచ్చి, న్యూనతా భావంతో బాధపడేవాడు.

★ ★ ★

పుడమితల్లి ఆహ్లాదంతో పులకరించే వర్షరుతువు. కూరగాయల పాదులన్నీ పచ్చగా ఎదిగాయి. ఆరోజు వుదయం నుండే తెరిపిలేకుండా వర్షిస్తోంది ఆవేశం. పిల్లలు అన్నాలు తిని చలికి వెచ్చగా ఒకర్నొకరు హత్తుకుని నిద్రపోయారు. వంటింటి కిటికీలోంచి చలిగాలి వీస్తూ, వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. రాత్రి పదిగంటలైనా, మాధురి వంటింటిలో అంట్లు కడుక్కుంటోంది. ముగ్గురు పిల్లలకి తల్లైనా, ముప్పైయేళ్ళ బింకం, పొంకం సడలని మాధురి అందం ముకుందరావుమదిలో నిత్యనూతనంగా మరులు గొల్పుతూనే వుంటుంది. పని ధ్యాసలో స్థానభ్రంశం చెందిన పైటనే చూస్తూ ''ఇంతందమైన వాతావరణంలో ఈ రాత్రే ఆ గిన్నెలు తోముకోకపోతే, వుదయం తోవుకోవచ్చుగా మధురం?'' అన్నాడామె చేతి మీద వాలి.

''రేపు మా అత్తయ్యగారింట్లో ఆబ్దీకం. పొద్దునే వెళ్ళాలి. మీకూ తెల్సుగా? ఏడు గంటలకల్లా అన్ని పన్లూ కానిచ్చుకుని వెళ్ళాలి'' అతడి కోర్కె అర్థమవుతూనే వున్నా అదేం పట్టనట్లు తాపీగా గిన్నెలు కడుగుతూ అన్నది మాధురి.

ఆమె తన పట్ల చూపుతున్న అలసత్వంలో-'మీ చేతకానితనానికి, అసమర్థతకి ఇదే శిక్ష' అన్న భావం తోచి అసహనంగా అటు, ఇటు దొర్లుతూ మిన్నకుండిపోయాడు ముకుందరావు. నిజం

గానే తన అసమర్థత మీద తనకే సహ్యం వేసింది. వాళ్ళు బట్టల షాపులో ఉ ద్యోగమిచ్చినంత మాత్రాన నా భార్య చేత కూడా వూడిగం చేయించుకోవడమేం న్యాయం? వీళ్ళు పీనాసితనం గాకపోతే, వంట మనిషిని పెట్టుక్ వచ్చుగా అనుకున్నాడు. మళ్ళీ నా ఆర్డినరీ కావ స్సు డిగ్రీకి ఇంతకన్నా గొప్ప వుద్యోగమేం వస్తు వెలే? అనీ సుబ్రహ్మణ్యంగారి పుణ్యమాని తనకి మాధురిలాంటి పెళ్ళాం దొరికిందిగానీ, లేకుం తన స్తోమతుకి అంత అదృష్టమా? అనీ తనకి గానే సమాధానం చెప్పుకున్నాడు ముకుందరావు.

మర్నాడు ఏడింటికల్లా సుబ్రహ్మణ్యంగారింటికి బయల్దేరుతున్న మాధురి ''అమ్మా! సాయంత్రం వచ్చేటప్పుడు సిన్ని ఎక్కువ గారెలూ, బూరెలూ తేవే'' అన్నా డు కొడుకు.

మాధురి వెళ్ళేసరికి అక్కడెదు న సిట్యుయేషన్కి ఆమెకి మతిపోయినట్లైంది. మాణిక్యాంబగారు మాట రాక అవస్థపడుతోంది. మూతి కుడివైపు తిరిగిపోతోంది. కుడికాలూ, చే యా కూడా కదలడం లేదు. సుబ్రహ్మణ్యంగార ఫోన్లో అంబులెన్సుకోసం కబురుచేస్తున్నాడు. ప మనిషిని పంపి, ముకుందరావుని కూడా సాయా కి పిలిపించాడు. ఆవిడకి తిండి కంట్రోల్ లేదనీ బి.పి., షుగరూ బాగా వున్నాయ మాధురికి తెలీంది కాదు. అదే ఇప్పుడు పెరాలిసిస్ స్ట్రోక్గా ఆమె మీద దాడి చేసాయి. అంబులెన్స్ వచ్చింది. ఆవిడ హాస్పిటల్లో నెలరోజులుంది. ఆ నెలరోజులూ మాధురి కన్నకూతురి కన్నా మిన్నగా ఆవిడకి సేవలు చేసింది. కూతురు, కొడుకులూ, కోడళ్ళూ వచ్చి ఒక వారం వుండి వెళ్ళిపోయారు. నెలరోజుల తర్వాత కొంచెం మాట వచ్చినప్పటికీ మనిషి పూర్తిగా లేవలేదు. మా రి ఆవిడకి చేసే సేవల వెనుక, ఆమె స్వార్థం లేకపోలేదు. ఏనాటికన్నా తను ఆవిడకి చేస్తున్న చాకిరీకి సంతో ంచి, తన రవ్వల ముక్కుపుడక నీ కపోతుందా అన్న ఒక్క ఆశ, మాధ తో ఆవిడకి అడ్డమైన చాకిరీ చేయి ంది. తిట్టేనోరూ, తిరిగే కాలూ వు రికినే వుండలేనట్లు, సంసార తాపత్ర ం మొండైన మాణిక్యాంబ, సడెన్గా లా మంచానపడటం తట్టుకోలేక పో

యిం అరవై నిండినా, ఆవగింజంత వైరాగ్యం లేక చిక పుల్ల కూడా ఆ యింటి గేటు దాటిపోనివ్వ నంత తాపత్రయంతో కొట్టుకునేది. ఖాళీగా పడు పాతకాలం రుబ్బురోలివ్వమని అవిణ్ణడిగి, మా రి భంగపడిందోసారి. బాధ్యతలన్నీ తీరిపోయి లోటులేని జీవితాన్ననుభవించింది. ఐశ్వర్యం పుట్టి, పెరిగింది. ఇంకా ఏం కట్టుకుపోవాలనే ఆవిడకింత తాపత్రయం? అనుకుంది మా రి ఆవిడ వైఖరికి. అలాంటి మాణిక్యాంబకి జీవిత పట్ల ఇంకా ఆశ చావలా. ఇపుడు సడెన్గా మం ం పద్దంతో మృత్యుభయం పట్టుకుంది. తాను బ్రతకదేమోనన్న దిగులు ఆమెను క్రమేపీ మృత్యువుకి దగ్గర చేస్తోంది. చావని జిహ్వాచాపల్యం రక్తపో సీ, మధుమేహాన్నీ పెంచేస్తోంది. మాధురిని తిమిలాడి, డాక్టర్లు తినవద్దన్నవన్నీ తింటం మొద ట్టింది. అత్తయ్య అభిమానం చూరగొనడానికి డిగినవన్నీ పెట్టిందేగానీ, అదే అభిమానం ఆవిడని మృత్యువుకి దగ్గర చేస్తోందని తెల్సుకోలేకపోయింది మాధురి.

## కొత్త జీవితం

**'నలభై దాటాకే అసలైన జీవితం ప్రారంభమవుతుంది' అంటున్నాడు నటుడు సునీల్శెట్టి. 'సినిమాలు హిట్ అయితే ఇండస్ట్రీకి ఋణపడి ఉండటం, ఫ్లాప్ అయితే తిట్టడం నాకు చేతకాదు. జయాపజయాల్ని ఒకేలా తీసుకోగలగాలి అప్పుడే జీవితాన్ని ఎంజాయ్ చేయగలం' అని చెప్పే సునీల్ది భిన్నమైన జీవిత విధానం. ఖయామత్ చిత్రం తర్వాత అందరూ సునీల్ గురించే మాట్లాడుకుంటున్నారు. అజయ్ దేవ్గన్ నాకు మంచి ఫ్రెండ్ అని చెప్పే సునీల్ ఇప్పుడు 'ఖేల్, రుద్రా, ఎల్ఓసి, లక్ష్కర్, మై హూన్ నా'లో నటిస్తున్నాడు. అప్పట్లో చాలాకాలం తరువాత 'లాలూ ప్రసాద్ యాదవ్'చిత్రంలో కామెడీ రోల్ చేస్తున్న సునీల్ జీవితం ఈ చిత్రాల తర్వాత మంచి మలుపు తిరుగుతుందన్న ఆశతో ఉన్నాడు.**



★ ★ ★

డిసెంబర్ నెల. చలి వణికిస్తోంది. రాత్రి పదిగంటలకే వూరంతా వెచ్చటి దుప్పట్ల మాటున మాటుమణిగింది.

తన నడుముని చుట్టుకుని దగ్గరకు లాక్కుంటున్న ముకుందరావు చేతిని తోసేసి, ''నిద్రముంచుకొస్తోంది. పడుకోనివ్వండి'' అన్నది మాధురి.

''ఈమధ్య మీ అత్తయ్య సేవల్లోపడి, నన్ను అసలు దగ్గరకే రానివ్వడం లేదు నువ్వు. మొగుడినీ, ఇంటినీ పట్టించుకోవడానికన్నా మిగలకుండా నీ శక్తినంతా అక్కడే ధారపోస్తున్నావు. ఇంతటి ప్రయాసకి నీకొచ్చేదేవిట్టా?'' అన్నాడు ముకుందరావు తిరిగి ఆమె భుజం మీద చెయ్యేసి.

''నన్ను మాత్రం దెప్పిపొడుస్తున్నారుగానీ మీరు చేయడంలా వాళ్ళకి వూడిగం? బట్టలకొట్లోనేగాక, ఇంటి పన్లు కూడా దేకుతూనే వున్నారుగా?''

''ఏం చేయగలం మధురం?

## కొత్త జ ంట

**ఊర్మిళ ఏ చిత్రంలో టించినా సంచలనమే. ఆమె నటిస్తున్న త్త చిత్రం 'ఏక్ హసీనా మనా హై' వా ల్లో నానుతోంది. ఊర్మిళ అభిమానులు మెని ఎప్పటికప్పుడు విభిన్నమైన పాత్ర ో చూడాలనుకుంటుంటారు. దానికి తగ్గ గా ఆమె నటన కూడా వారి అంచనా దాటిపోతుంది ఒక్కోసారి. యువనటుడ సయీఫ్ అలీఖాన్‌లో ఆమె ఇప్పుడు దులేస్తోంది. ఈ చిత్రంలో సయీఫ్‌కి సరి డీగా ఆమె నటన ఉంటుందంటున్నారు. నికిల్ అద్వానీ ఎంతో జాగ్రత్తగా ప్లాన్ సుకుని నిర్మిస్తున్న ఈ చిత్రం సయీఫ్ కెరీర్ ో ఎంతో కీలకమైనదిగా భావిస్తున్నారు సాంగ్స్ హిట్ అయిన ఈ చిత్రం బాక ఫీస్ దగ్గరా హిట్ అవుతుందని భావిస్తున్నా రు. చూద్దాం!**

వాళ్ళమీద ఆధారపడ్డ వితాలు మనవి? అయినా మనకిం చేసిన ఆ పెద్దాళ్ళ పట్ల ఆమాత్రం క్ర జ్ఞత కల్గి వుండటం న్యాయమే! కా నువ్వు నన్ను మరీ పట్టించుకోవ ం మానేశావనేదే నా బాధ''

'నిజమే! నేను చూపిస్తున ఈ కృతజ్ఞత, చేస్తున్న ఈ సేవ నాటికైనా ఫలించి, ఆవిడ రవ్వల ము క్కుపుడక నాకు దక్కకపోతుందా' నుకుంది మాధురి. అది తన నాసిక లంకరించినట్లు కలల్లో తేలియాడి ది. ఆమె ఆ మైమరుపునే తనకనువు మరల్చుకుని తమకాన్ని చల్లార కున్నాడు ముకుందరావు.

★ ★ ★

''ఏ జన్మ ఋణమో నీ నాకు కూతురు, కోడళ్ళకన్నా క్కువ సేవ చేస్తున్నావే మధురం! ఆ న్మసంచిత ప్రారబ్ధ కర్మచే ఆసు త్రి పాలు కొన్నాళ్ళీ జన్మలో అన్న ఆస్పత్రి పాలయ్యాను'' తనకి కా ళ్ళొత్తుతున్న మాధురితో అంది మా క్యాంబ.

''అదేమ్మాటత్తా! మా న్న కానీ కట్నమివ్వకపోయినా, నా పెళ్ళి చేయించింది మీరుగ దా! నీ కూతురూ కొడుకులూ దూరంగా డబట్టిగానీ వాళ్ళే దగ్గరుంటే నేన్నీకు చేయాల్సి ం వుందీ? అయినా, నీ కోసం నేనింత కష్టపడు న్నానని నువ్వనుకుంటే, నేను చేస్తున్న సేవలకి ణం తీర్చుకోవాలనే నువ్వనుకుంటే నీకదో ? నా మనసేంటో, నా కోరికలేంటో నీకు వూ?'' అంది మాధురి ఆశగా ఆవిడ ముక్కు కనే చూస్తూ. తన మనసులోని భావాన్నర్థం కుని, 'ముక్కుపుడకనిస్తా'నంటుందని ఆశగా రు చూసిన మాధురి ''మీ మామయ్యతో ప్పు, మీ ఆయన జీతం పెంచమంటాలేవే ధురం'' అన్న ఆవిడ మాటక్కి నీరుగారిపో ంది. మళ్ళీ తేరుకుని, ''నీ ముక్కు పుడకలాం ది చేయించమని చెప్తావనుకుంటే, ఇదేనా నువ్వు ప్పిది? నువ్వు చెబితే, ఆయన ఇవాళగాకపోతే, న్నా చేయిస్తారు. నీ మాటంటే ఆయనకంత రవం!'' అన్నది.

అప్పటికైనా 'పోనీ నా ముక్కుపుడకనిస్తాలేవే, నీకంత ముచ్చటగా వుంటే' అంటుందనుకుంది మాధురి. అంతట్లోకే ఆవిడ ఛాతీమీద చేత్తోరాసుకుంటూ ''మధురం! నర్సుని పిలు. ఛాతీలో నొప్పిగా వుందేంటో!'' అంటుండగానే వచ్చిన నర్సు, హడావుడిగా డ్యాక్టర్‌ని తీసుకొచ్చింది.

రెండ్రోజులు ఐ.సి.యు.లో వుంచారు. మూడో నాటికి ఆవిడ జీవితం పట్ల తనకి గల ఆశలు, తాప త్రయాలు అన్నింటినీ తెంచుకుని వెళ్ళిపోయింది. చివరిసారిగా ఆవిడ సుబ్రహ్మణ్యంగారితో రెండు నిముషాలు మాట్లాడింది. బహుశా అది తన ముక్కుపుడక గురించే అయ్యుంటుందనుకుంది మాధురి. అలాగయితే, అదావిడ ముక్కునే ఎందుకుండిపోయిందీ? తీసి సుబ్రహ్మణ్యంగారికీయలేదేవిటీ? అయినా నా మొహం ఆవిడక్కుడి చెయ్యి లేవదుగా! ఎలా తీస్తుందీ? దాన్ని సీతో, లేక ఆవిడ కోడళ్ళో తీసి జాగ్రత్త చేస్తారు. ఈ కర్మకాండల హడావుడీ తగ్గాక, సుబ్రహ్మణ్యంగారు ''మాధురీ! చివరి దశలో ఆవిడ నువ్వు చేసిన సేవలకి మెచ్చుకుని ఇది నీకీయమంది!'' అంటూ నా చేతిలో పెడతారు అని వూహాగానాలు చేసుకుంది మాధురి.




సుబ్రహ్మణ్యంగారిల్లు బంధువులు, స్నేహితులతో కిటకిటలాడుతోంది. ఇల్లు ఒక విషాదం నిండిన స్తబ్దతతో వెలవెలాబోతోంది. చుట్టూ గ్రిల్సువున్న వరండాలో ఐస్ గడ్డల మధ్య వుంచబడింది మాణిక్యాంబ శవం. ఏడుస్తున్న సీతనోదారుస్తున్నారు ఆమె వదినలు. ఆవిడ అక్కచెల్లెళ్ళు ఆవిడ జ్ఞాపకాలు తల్చుకుంటూ కన్నీళ్ళు రాని కళ్ళొత్తుకుంటున్నారు.

మాధురి కంట్లో నీరు రావటం లేదు. 'ఆవిడ తన అవసరాలకి నన్ను వాడుకుందిగానీ నాకేం చేసింది? కొట్లో అన్ని ఖరీదైన చీరలుంటే, ఒక్కనాడో మంచి చీరిప్పించిందా? కట్టుకుని వాడేసిన చీరైనా, స్టీలు సామాన్లు కొనుక్కోవటానికి వాడుకుందిగానీ, ఎన్నడూ ఓ పాతచీరైనా, ఇచ్చిన పాపాన పోలేదు. తన ముక్కుపుడక మీదున్న ఆశ తెల్సి, పోయేనా డిచ్చి పోనన్నా లేదు. అవునూ! ఆ రవ్వల ముక్కుపుడక తీయలేదేవిటి శవాన్నుండీ!' అను

## గతస్మృతులు

అప్పుడప్పుడో రెస్టారెంట్లలో కనిపించే తారలు, వారి బాయ్‌ఫ్రెండ్/గర్ల్‌ఫ్రెండ్‌లు తాజాగా మళ్లీ దర్శనమిస్తే మీడియా కెమేరాలకి కనుపండే. ఇప్పుడు ఫర్దీన్‌ఖాన్, అతని గర్ల్‌ఫ్రెండ్ రుహీ జైస్వాల్‌ల వంతైంది. ముంబైలో జరుగుతున్న లాక్మే ఇండియా ఫ్యాషన్ వీక్‌లో వీరిద్దరి మళ్లీ కలుసుకున్నారు. ఎన్నో తీపి కబుర్లు చెప్పుకుని సేదతీరారు. ఈమధ్యకాలంలో, ఆమెని కలుసుకున్న సంఘటనలు చాలా అరుదు. ఆమెని పెళ్లి చేసుకోవడానికి అంతగా ఇష్టం చూపించని ఫర్దీన్‌కి ఏం జరిగిందో ఏమో గానీ ఫ్యాషన్‌వీక్ పుణ్యమా అని వీరిద్దరి కాసేపు తమ మధ్య ఉన్న అభిప్రాయభేదాల అగాధాన్ని పూడ్చి గత స్మృతుల్ని నెమరేసుకున్నారు.



కుంటూ, భర్త ముకుం రావుతో అందా మాటే! అతడు ఆమెను వి త్రంగా చూస్తూ ''ఏమో నాకేం తెల్సు?'' అన్ డు.

సీతతో అంటే, దుఃఖంలో ఆమె విన్పించుకో లేదు. ఆవిడ కోడళ్ళు మ కు తెలీదన్నారు. మాణిక్యాంబగారి చెల్లెలితో అన్నదీ మాటే మాధురి. ''అది దాని చిన్నన ప్పించీ వున్న నగ. దాన్ని తీయొద్దని అక్కయ్యే చెప్పింది'' అన్న మాటలు విసీ వినడంతోటే, తన ఆశలన్నీ అడియాసలై నిస్సత్తువ ఆవరిం ంది మాధురిని. పురోహితుడు శవసంస్కారం పూర్తి చేసాడు. భర్త, కొడుకులు మాణిక్యా బ శవాన్ని పాడె మీదుంచి, బయట వున్న వ న్‌లోకి చేర్చారు. కట్టెలా బిగుసుకున్న ఆవిడ వ క్కునున్న రవ్వల ముక్కుపుడకనే చూస్తోంది మాధురి. 'ఇంకా స్మశానంలో అదీ ఆవిడతోపాటే మంటల్లో కాలి బూడిదవుతుంది. తన ఆశ గే. ఆ రవ్వల తళుకులు నిప్పురవ్వల్లో కలి పోతాయి. ఆ ముక్కుపుడక మీది ఆశతో ఇన్నాళ్ళు తను అత్తయ్యకి చేసిన చాకిరి, సేవ అన్నీ బూడిదవుతాయి. ఈ ఇంటితో తన క ఋణం తీరిపోతుంది. ఇక ఈ ఇంట ర ్వల ముక్కుపుడక పెట్టుకున్న అత్తయ్య వుం డు. దానిమీద తను పెట్టుకున్న ఆశలు ండవు. తన ఆశలు, ఆరాటాలు, అవి తీ దారులు అన్నీ మూసుకుపోయాయి. అంత శూన్యం. ఇక ఈ జన్మకి తను రవ్వల ముక్కుపుడక పెట్టుకోలేదు' మాధురి కళ్ళు ేటి కుండలయ్యాయి. ఆ నీళ్ళు బుగ్గల మీంచి ధారలై జారి యెద మీద పడి ఇం కిపోతున్నాయి. హృదయం ఆవిరై, వానమేఘ ల్లా కళ్ళు వర్షిస్తూనే వున్నాయి. హృదయం ోంచి దుఃఖం పొగిలి పొగిలి తన్నుకొస్తోంది. ఆ వేదన ఆవేదనగా గొంతు దాటి పైకొచ్చింది వలవలా ఏడుస్తోంది మాధురి.

''ఈ పిల్లకి మాణిక్యమంటే ఎంత అభిమానమో! ఆవిడ చేతుల మీదు పెళ్ళి చేసిందిగూడానూ!'' ఎవరో అంటున్నా .

''నాకంటే మాధురే అమ ఎక్కువ చూసింది కనిపెట్టుకుని'' సీత అంటో ).

''కోడళ్ళం, మాకన్నా ఆ మే అత్తయ్యగార్ని ఎక్కువగా చూసింది!'' మా శిక్యాంబ కోడళ్ళంటున్నారు.

మాధురి దుఃఖం ద్వారా ఆ మెకి మాణిక్యాంబగారి మీదున్న అభిమానాన్ని అంచనా వేస్తున్నారు బంధువులు.

సీత, ఆమె వెన్ను నిము ుతూ ''వూర్కో మాధురీ, నీకమ్మ మీదున్న అభిమానం ఎంతో నాకు తెలియంది గాదు, న ్య చేయాల్సినదాని కన్నా ఎక్కువే చేశావు. ఏం చేస్తాం? ఆవిడ ఆయుష్షు తీరిపోయింది'' అంటూ వూర్డడించి. ఆమె దుఃఖానికి కారణం ఆమె అంతరంగం మాటున దాగిన ఆమె హృదయానికే తెల్సు. ఆ అంతరంగపు అద్దాల గదుల మాటున దాగిన ఆ నిజం, తనకిప్పుడు పూయబడ్తున్న రంగుల్ని చూసి, నవ్వుకుంటుంటే, బుగ్గి అయిన తన ఆశని తల్చుకుని మాధురి పొగిలి పొగిలి ఏడుస్తూనే వుంది.

★ ★ ★

స్మశానం నుండి తిరిగొచ్చిన ముకుందరావు, గోడ నానుకుని కూర్చుని, మోకాళ్ళమీద ముఖం పెట్టుకుని ఇంకా ఏడుస్తూనే వున్న మాధురిని చూస్తూ అనుకున్నాడు. 'ఈ లోకంలో తమ అస్థిత్వమెంత అశాశ్వతమో తెల్సీ, ఈ మనుషుల కెందుకింత స్వార్థసంకుచితత్వాలు? మూడు బీరువాల చీరలా? ఏడు వారాల నగలా? పెరట్లోని పచ్చిగడ్డిక్కూడా వెలకట్టి, కూడబెట్టిన బ్యాంకు బ్యాలెన్స్‌లా? ఏవి? వేటిని ఆవిడ తన వెంట తీసుకెళ్ళగలిగింది? దయా, ధర్మం, జాలి, కరుణ, మంచితనం, మానవత్వం అనే షడ్గుణాలు మాత్రమే తమ మరణానంతరం కూడా తమ వారిలో తమను చిరస్మరణీయులను చేయగల నిధులని ఎందుకని తెలుసుకోలేకపోయింది? మాణిక్యాంబగారికున్న వంద తులాల బంగారంలో మధురం ఆశపడిన రవ్వల ముక్కుపుడకో లెక్కలోది కాకపోవచ్చు. కానీ మధురానికదే ప్రాణాధికంగా ముచ్చటపడ్డ నగ అని ఆవిడకి తెలీదూ! కనీసం ఆవిడ పోయేటప్పుడైనా, దాన్ని మధురానికిచ్చి వుంటే, జీవితాంతం మధురం ఆవిణ్ణే తల్చుకునేది. బ్రతికినంత కాలం ఎలా బ్రతికినా, కనీసం తాము పోయాకైనా, తమవారి జ్ఞాపకాల్లో తాము చిరస్మరణీయులవాలన్న చింతన ఎందరికుంటుంది?'.

మెల్లగా అతడు మాధురి దగ్గరకెళ్ళి, భుజం చుట్టూ చేతులేసి, ఒక చేత్తో ఆమె శిరస్సు నిమిరాడు.

భర్త స్పర్శలోని ఓదార్పుతో కొంత దుఃఖోపశమనం కల్గి, మెల్లగా లేచి నుంచుంది. ఇద్దరూ అడుగులో అడుగుగా, ఆ యింటి గేటు దాటారు.